ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం, ఏప్రిల్ 1, 2026 | పేజీలు : 8

### గ్రామ వార్డు సభలను పకడ్బందీగా

# నిర్వహించాలి

**– రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 31. (ప్రజాజ్యోతి)**

ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామసభలు, వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు.మంగళవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో గ్రామసభలు/వార్డు సభల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఏప్రిల్ 2వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు, వార్డు సభలను ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని తెలిపారు. సభలను తెలంగాణ గీతంతో ప్రారంభించి, ప్రారంభ ప్రసంగం అనంతరం ముఖ్యమంత్రి సందేశం వినిపించాలని సూచించారు.

సభలలో ప్రభుత్వం

### మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు రాష్ట్రం లో 290 కోట్ల

# ఉచిత ప్రయాణాలు

**– 10,000 పది వేల కోట్ల ప్రయాణ చార్జీలను ఆదా**



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 31. (ప్రజాజ్యోతి)**

ఉచిత బస్సు పథకం మహిళల ఆర్థిక, సామాజిక భద్రతకు, స్వావలంబనకు భరోసా, బలమైన అడుగు అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ..తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మహాలక్ష్మి పథకం అమలు ద్వారా నిన్నటి వరకు మహిళలు 290 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు చేసి, దాదాపు పది వేల కోట్ల రూపాయల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా రాష్ట్ర మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా



# జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

**– జిల్లా. ఎస్పీ యం.రాజేష్ చంద్ర**

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 31. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (ఏప్రిల్ 1వ తేది నుండి 30 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు.



# గ్రామ వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలి

అమలు చేస్తున్న పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా రైతు భరోసా, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ వంటి పథకాల లబ్ధిదారుల వివరాలను వెల్లడించాలని, అర్హులైన వారికి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జూన్ 2 నుండి ప్రారంభించనున్న ఇందిరమ్మ కుటుంబ జీవితం భీమా పథకం, ప్రభుత్వ పాఠశాలలలో అల్పాహార, మధ్యాహ్న భోజన పథకాల పై ప్రజలకు వివరించాలని తెలిపారు. సాంస్కృతిక శాఖ ద్వారా కళాకారులతో ప్రచారం చేపట్టాలని సూచించారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ గ్రామసభలు, వార్డు సభలను ఎజెండా ప్రకారం కచ్చితంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

పథకాల అమలుపై లబ్ధిదారుల అభిప్రాయాలను సేకరించి, వాటి ప్రభావాన్ని అంచనా వేయాలని తెలిపారు.

పన్ను వసూళ్లలో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని సన్మానించాలని ఏప్రిల్ 6 నుండి “హెల్త్ వీక్” నిర్వహించనున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ గ్రామసభలు, వార్డు సభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. సభల ప్రాంగణాల్లో




ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాట్లు , తదితర సదుపాయాలు కల్పించి గ్రామ సభలను విజయవంతం చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్ మధుమోహన్,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

7,07

# మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు రాష్ట్రంలో 290 కోట్ల ఉచిత ప్రయాణాలు

కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా పాల్గొని, మహిళా ప్రయాణికులను సన్మానించారు. మహాలక్ష్మి పథకం మహిళల ఆర్థిక భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తోందని ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలు స్వేచ్ఛగా ప్రయాణాలు చేస్తూ తమ అవసరాలను సులభంగా నెరవేర్చుకుంటున్నారని పేర్కొన్నారు.

జిల్లాలో మహిళలకు అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకం వల్ల భారీ స్థాయిలో ఆర్థిక ఆదా జరిగిందని తెలిపారు. 2023 డిసెంబర్లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా 290 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని,

మహిళలు, విద్యార్థులు కలిసి సుమారు రూ 10 వేల కోట్ల మేర ఆదా చేసుకున్నారని తెలిపారు. జిల్లా స్థాయిలో రూ.6. 56 కోట్ల వరకు ఆదా జరిగిందని అన్నారు. ఈ పథకం వల్ల మహిళలు తమ రోజువారీ ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకుని ఆ డబ్బును కుటుంబ అవసరాలు, విద్య, ఆరోగ్యంపై వినియోగిస్తున్నారని కలెక్టర్ వివరించారు. ఉచిత బస్సు సదుపాయం మహిళల ఆర్థిక భద్రతకు పునాది వేస్తోందని , ప్రభుత్వం మహిళల అభివృద్ధి కి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని,బ్యాంకు రుణాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని అన్నారు. అదే విధంగా ఉల్లాస్



కార్యక్రమం ద్వారా మహిళలకు విద్యా శిక్షణ అందించి పరీక్షలు నిర్వహించామని, మహిళల్లో చదువు పట్ల చైతన్యం పెరుగుతుండటం ఆనందకరమని పేర్కొన్నారు. అనంతరం మహాలక్ష్మి ఉచితబస్సులో ప్రతిరోజు ప్రయాణించే మహిళలను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా ప్రయాణికులు మాట్లాడుతూ, ఉచిత బస్సు పథకం మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన గొప్ప వరంతో పాటు గౌరవమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఆసుపత్రులు, ఉద్యోగాలు, చిన్న వ్యాపారాల కోసం ప్రయాణించే మహిళలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలిపారు. బస్సు చార్జీల ఆదా కుటుంబ అవసరాలకు ఉపయోగపడుతుందని, ఈ పథకం కుటుంబాభివృద్ధికి దోహదం చేస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ మధుమోహన్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, డిపో మేనేజర్ మున్సిపల్ చైర్మన్ ఉమారాణి, ఏడిఎల్ డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎస్హెచ్జి మహిళలు, ప్రయాణికులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినా అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఎమ్మెల్యే కృషితో మండలంలో 5కోట్ల70లక్షలతో అభివృద్ధి పనులు

**-సీఎం,ఎమ్మెల్యే చిత్రపాటలకు పాలాభిషేకం**

**నాగిరెడ్డిపేట్,మార్చి31(ప్రజాజ్యోతి);**

ఎమ్మెల్యే మదన్మోహన్ రావు కృషితో నాగిరెడ్డిపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో 5కోట్ల70లక్షలతో గ్రామాలకు మహిళా సమాఖ్య భవనాలు, సీసీ రోడ్లు,ఫుడ్ స్టోరేజ్ మంజూరు చేసినందుకు గాను మంగళవారం మండల కేంద్రంలోని మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు సీఎం,ఎమ్మెల్యే చిత్రపాటలకు పాలాభిషేకం చేసారు. ఈ సందర్బంగా సర్పంచుల పోరం అధ్యక్షుడు మురళి మోహన్ గౌడ్ మాట్లాడుతూ చరిత్రలో తొలిసారిగా ఇంత పెద్ద ఎత్తున మహిళా సంఘాల కోసం భవనాలు మంజూరు కావడం విశేషమని ఎమ్మెల్యే మదన్ మోహన్ మహిళలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని గ్రామాలలోని మహిళా సంఘాలకు మహిళా శక్తి భవనాలు మంజూరు చేయడంపై ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# సుమారు 20 లక్షల వరకు నష్టం వాటిల్లింది

**నాకు న్యాయం చేయండి**

**కౌలు రైతులైన నాకు న్యాయం ప్రభుత్వమే చేయాలి**

బోధన్ ప్రజా జ్యోతి

నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండలం రానంపల్లి గ్రామం చెందిన ఓ రైతు తనకు 30 ఎకరాల పొలం కౌలుకు చేయటం జరిగిందని అయితే ఈ పొలం అకాల వర్షం వల్ల పూర్తిగా నష్టపోవడం జరిగిందని 20% మాత్రమే దిగుబడి వచ్చిందని ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో సుమారు తాను 2200 నుంచి 2300 రూపాయలు రావాల్సింది కేవలం 1800 రూపాయల నుంచి 19 వందల రూపాయలకే తక్కువ ధరకే బ్రోకర్లు కొనుగోలు చేస్తున్నారని ప్రస్తుతం తనకు 20 లక్షల వరకు నష్టం వాటిలిందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు తన గోడును విన్నవించాడుఅదేవిధంగా రాయికూర్ గ్రామం తో పాటు ఎత్తుండా సరిహద్దు ప్రాంతంలోని ఇతర గ్రామాల్లో అదేవిధంగా బోధన్ గ్రామాలు రైతులు కూడా తమకు పూర్తిగా నష్టం వాటిలిందని బ్రోకర్లకు 1800 రూపాయల నుంచి 1900 రూపాయలకే ధాన్యం విక్రయాలు చేస్తున్నమని తమని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు విన్నవించారు.





# ఆరోగ్యమే మహాభాగ్యంగా వైద్య శిబిరం





**- ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా**
**- ఆరుగురు ప్రత్యేక వైద్యులతో వైద్య చికిత్స**

**కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 31 (ప్రజాజ్యోతి)**
భిక్కనూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రత్యేక మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో కామారెడ్డి జిల్లా ఆసుపత్రి నుండి ఆరుగురు ప్రత్యేక వైద్యులు వచ్చి రోగులను పరీక్షించారు. జనరల్ మెడిసిన్ డాక్టర్ పి రుతిక - 63 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అప్సెట్రిక్స్ అండ్ గైనకాలజీ డాక్టర్ జి దీప్తి 31 మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు. పీడియాట్రిక్స్ డాక్టర్ శ్రీలేఖ 20 మంది రోగులను పరీక్షించారు. ఆర్థోపెడిక్ డాక్టర్ అయోష ఫాతిమా 30 మంది మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్న వారికి చికిత్స అందించారు. డెంటల్ డాక్టర్ అనిల్ కుమార్ 15 మంది రోగులను పరీక్షించి పంటి సమస్యలకు పరీక్షలు చేశారు. ఆప్తమాలజీ డాక్టర్ వర్షిక రెడ్డి 24 మందిని పేషెంట్స్ పరిశీలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామ ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకున్నందుకు సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్, పాలకవర్గం సహాయ సహకారాల తో ఈ కార్యక్రమం విజయవంతమైందని ఆమె తెలిపారు.

# సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ

**-మహిళలను కోటీశ్వరులను చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం**
**-భూమి పూజ చేసిన సర్పంచ్**



**సదాశివనగర్, మార్చి 31(ప్రజాజ్యోతి)**
సదాశివనగర్ మండలంలోని మర్కల్ గ్రామంలో మహిళ సమైక్య భవన నిర్మాణానికి స్థానిక సర్పంచ్ కుంట ప్రియాంక-సుభాష్ రెడ్డి. మంగళవారం భూమి పూజ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ మన గ్రామానికి మహిళ సమైక్య భవనం లేనందున అద్దె గదుల తో ఇబ్బందిగా ఉండే సమైక్య భవనం మంజూరైనందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు.
ఏపిఎం ప్రసాద్. మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం మహిళా సంఘాల సభ్యులు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను శిక్షణ తరగతులను నిర్వహించుకోవడానికి 10 లక్షల రూపాయలను స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు. మంజూరు చేసినందుకు మహిళా సంఘాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టంగా చేపట్టిన ప్రజా పాలన ప్రణాళిక లో భాగంగా మహిళా సంఘాల సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుర్రపు లింగం. పాలకవర్గ సభ్యులు గ్రామ కార్యదర్శి గ్రామ సంఘం అధ్యక్ష కార్యదర్శులు సి.ఏ.లు,వి.వో లు వివిధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భైరవ స్వామి సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే

## మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్





**రామారెడ్డి మార్చ్ 31 (ప్రజాజ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం ఈసన్నపల్లి-రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న శ్రీ దక్షిణ కాశీగా పిలవబడుతున్న కాలభైరవ స్వామిని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. తదుపరి గ్రామంలోని కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యకర్తలకు మనోధైర్యాన్ని కల్పిస్తూ సరదాగా కాసేపు వారితో ముచ్చటించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో నారాయణరెడ్డి, కాసర రాజేందర్, పడిగల శ్రీనివాస్, మైపాల్, కడియం బైరయ్య, సిద్ధి రాములు, నర్సారెడ్డి, వార్డు మెంబర్లు, ఆయా గ్రామాల బిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పశువుల ఆసుపత్రి దుస్థితి చిన్న వర్షానికే లోపలికి నీరు



**రాజంపేట, మార్చి 31(ప్రజా జ్యోతి)**
మండల కేంద్రంలో మంగళవారం ఉదయం కురిసిన స్వల్ప వర్షానికే పశువుల ఆసుపత్రి భవనం దుస్థితి బయటపడింది. చిన్న వర్షానికే ఆఫీస్ గదులలోకి నీరు చేరి సిబ్బంది, పశువులకు తీవ్ర ఇబ్బందులు కలిగించింది. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు, నాయకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా స్పందించి తక్షణమే తగిన చర్యలు తీసుకుని నూతన పశువుల ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న 316వ వర్ధంతి

**- వారోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్**



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 31. (ప్రజాజ్యోతి)**
బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలను మొగల్ చక్రవర్తులు 350 సంవత్సరాల క్రితం అప్పటి తరాలను పన్నుల రూపకంగా శ్రమ దోపిడీ చేసి చిత్రహింసలు చేసి బానిసలుగా చూసేవారుసహించలేని సర్దార్ పాపన్న ప్రజలందరినీ ఏకం చేసి తిరుగుబాటు మొదలుపెట్టి సామ్రాజ్యం వాదుల మీద యుద్ధం చేసి పేద ప్రజలను విముక్తి చేసి చక్రవర్తిగా గోల్కొండ ఖిల్లాను ఏలిన సర్దార్ పాపన్న గౌడ జాతిలో జన్మించి అణగారిన అన్ని వర్గాల కొరకు ప్రాణాలర్పించిన సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని ఘనంగా జరుపుకుందాం.

## కామారెడ్డి రూరల్ సిఐ రామన్ బదిలీ



**కామారెడ్డి ప్రతినిధి మార్చ్ 31 (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న సీఐ రామన్ ఈ మంగళవారం బదిలీ అయ్యారు. ఉన్నత అధికారుల ఉత్తర్వుల మేరకు హైదరాబాద్‌లోని ఐజీ కార్యాలయం ప్రకటించిన బదిలీలలో కామారెడ్డి సీఐ కూడా ఉన్నారు. విధులు నిర్వహిస్తున్న సిఐ రామన్ ను ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఐజీ కార్యాలయ ప్రధాన కార్యాలయానికి బదిలీ చేశారు. నూతన సిఐ గా కామారెడ్డికి సిద్దిపేటలోని సీఎస్‌బీలో పనిచేస్తున్న పల్లె శ్రీధర్ గౌడ్,బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇప్పటివరకు బదిలీపై వెళ్తున్న సీఐ రామన్ రెండు సంవత్సరాల పాటు కామారెడ్డి రూరల్ సిఐగా పనిచేశారు.

# దశాబ్దాల కలను నిజం చేస్తున్న ఎమ్మెల్యే మదన్మోహన్ రావు

**-40 ఏళ్ల కల కొనసాగుతున్న బ్రిడ్జి పనులు సంబుర పడుతున్న రెండు గ్రామాల ప్రజలు**
**-సుమారు 2 కోట్ల 70 లక్షలతో కొనసాగుతున్న పనులు**
**-అమర్లబండ--ధర్మారావుపేట్ గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం**



**సదాశివనగర్, మార్చి 31 (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని అమర్లబండ--ధర్మారావుపేట్ గ్రామాల మధ్య గత 40 సంవత్సరాలుగా కొనసాగుతున్న ప్రధాన సమస్యకు పరిష్కారం లభించింది.
ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషితో సుమారు 2కోట్ల70 లక్షల వ్యయంతో అమర్లబండ--ధర్మారావుపేట్ గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభమై వేగంగా కొనసాగుతున్నాయి.
ఇన్నేళ్లుగా అమర్లబండ, ధర్మారావుపేట్ గ్రామాల మధ్య బ్రిడ్జి లేక గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో వాగు ఉప్పొంగినప్పుడు రెండు గ్రామాల ప్రజలు రాకపోకలు కొనసాగేవి కావు వ్యవసాయ రైతులకు వ్యవసాయం చేయలేని పరిస్థితి ఏర్పడి అనేక ఇబ్బందులు ఎదురయ్యేవి.
ఈ సమస్యపై రెండు గ్రామాల ప్రజలు దాదాపు 40 సంవత్సరాలుగా నిరంతరం పోరాటం కొనసాగించారు. గతంలో అనేక మంది ఎమ్మెల్యేలు వచ్చి వెళ్లినా ఈ అత్యవసరమైన బ్రిడ్జి నిర్మాణం మాత్రం సాధ్యం కాలేదు. ప్రస్తుత ఎమ్మెల్యేగా కొనసాగుతున్న మదన్ మోహన్ రావు ఈ సమస్యను ప్రత్యేకంగా తీసుకుని గ్రామ ప్రజల దశాబ్దాల కలను నిజం చేస్తున్నారు.
ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం గ్రామాన్ని స్వయంగా సందర్శించిన మదన్ మోహన్ రావు. వాగు పరిస్థితిని పరిశీలించి, గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అమర్లబండ--ధర్మారావుపేట్ గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకున్నారు.
ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన తర్వాత రెండు గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు పూర్తిగా తొలగిపోనున్నాయి. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం లభించడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# శబ్దిపూర్ గ్రామంలో ఉపాధ్యాయుడు లక్ష్మారెడ్డి రిటైర్మెంట్ వేడుకలు

**కామారెడ్డి రూరల్ మార్చి 31 ప్రజా జ్యోతి**
కామారెడ్డి జిల్లా శబ్దిపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో దీర్ఘకాలంగా సేవలందించిన సీనియర్ ఉపాధ్యాయుడు లక్ష్మారెడ్డి గారి రిటైర్మెంట్ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఘన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నో సంవత్సరాలుగా విద్యా రంగంలో విశేష సేవలు అందించిన లక్ష్మారెడ్డి గారి సేవలను గుర్తుచేసుకుంటూ గ్రామ ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు భావోద్వేగంతో పాల్గొన్నారు.



ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రేకులపల్లి పద్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, "లక్ష్మారెడ్డి గారు విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. ఆయన బోధన ద్వారా ఎన్నో మంది విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదిగారు. గ్రామానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయాలు" అని కొనియాడారు. ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కూడా మాట్లాడుతూ ఆయన నిబద్ధత, క్రమశిక్షణ, విద్యార్థుల పట్ల చూపిన శ్రద్ధను ప్రశంసించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది మాట్లాడుతూ, లక్ష్మారెడ్డి గారు సహచర ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారని, పాఠశాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి అమూల్యమని పేర్కొన్నారు. ఆయనతో కలిసి పనిచేసిన ఉపాధ్యాయులు పాత జ్ఞాపకాలను పంచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, తమ గురువుగారిపై ఉన్న అభిమానాన్ని వ్యక్తపరిచారు. కొంతమంది పూర్వ విద్యార్థులు కూడా హాజరై, తమ జీవితాల్లో లక్ష్మారెడ్డి గారి ప్రభావాన్ని గుర్తుచేసుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల పాలకవర్గం, గ్రామ పెద్దలు కలిసి లక్ష్మారెడ్డి గారిని శాలువా, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. గుర్తుగా స్మారక చిహ్నం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ, తనకు సహకరించిన పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజలు, విద్యార్థులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. "విద్యార్థుల అభివృద్ధి కోసం పనిచేయడం నా అదృష్టం" అని అన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం స్నేహపూర్వక, ఆనందోత్సాహ వాతావరణంలో ముగిసింది.

## వడ్డేపల్లిలో విషాదం.. చెరువులో మునిగి యువకుడి మృతి

**నిజాంసాగర్ ప్రజా జ్యోతి మార్చ్ 31**
కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో మంగళవారం విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కీసరి శ్రీనివాస్ (25) ఉదయం కాలకృత్యాల కోసం గ్రామ శివారులోని ఊర చెరువు వద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో జారి పడటంతో నీట మునిగి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఘటన స్థలానికి చేరుకుని తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మృతుడి అన్న రాజారాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ వెల్లడించారు.



## కాలభైరవ స్వామికి సింధూర పూజలు





**రామారెడ్డి మార్చ్ 31 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలోని పవిత్రమైన పుణ్యక్షేత్రం ఈసన్నపల్లి-రామారెడ్డి గ్రామాలలో వెలిసిన శ్రీ కాలభైరవ స్వామి వారికి మంగళవారం సందర్భంగా ప్రత్యేక సింధూర పూజలు నిర్వహించడం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. తదుపరి మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభు రామచంద్రం, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, పూజారి శ్రీనివాస్ శర్మ, మణిశర్మ, సహాయకులు నాగరాజు, భరత్, రెన్నోవేషన్ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బుర్గుల్‌లో పౌర హక్కుల దినోత్సవం

**అంటరానితనం సామాజిక నేరం- ఆర్ఐ ప్రదీప్ హెచ్చరిక**

**గాంధారి, మార్చి 31 (ప్రజాజ్యోతి)**
సమాజంలో కులమత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ సమానమని, అంటరానితనం పాటించడం చట్టరీత్యా నేరమని గాంధారి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) ప్రదీప్ స్పష్టం చేశారు. మంగళవారం మండలంలోని బుర్గుల్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో 'పౌర హక్కుల దినోత్సవం'ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆర్ఐ ప్రదీప్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పౌర హక్కులపై అవగాహన పెంపొందితేనే సామాజిక వివక్షను నిర్మూలించడం సాధ్యమవుతుందని తెలిపారు. ఎవరైనా వివక్షకు గురైతే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని, అంటరానితనాన్ని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామ పెద్దలు, ఎస్సీ కాలనీ నివాసితులు, మహిళా లు భారీగా పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక సౌకర్యాలపై అధికారుల బృందం పరిశీలించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు .



# ఓటర్ల జాబితా రూపకల్పనలో బీఎల్ఓల పాత్ర కీలకం

## ఎల్లారెడ్డి ఆర్డీఓ ప్రభాకర్ సూచన

**గాంధారి, మార్చి 31 (ప్రజాజ్యోతి)**

ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ ఎస్ ఆర్ –2026) ప్రక్రియను పారదర్శకంగా, తప్పులేని విధంగా నిర్వహించాలని ఎల్లారెడ్డి ఆర్డీఓ ప్రభాకర్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐకేపీ హాల్‌లో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) కోసం నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. క్షేత్రస్థాయిలో బీఎల్ఓలు కీలక పాత్ర పోషిస్తూ, ఎస్ ఎస్ ఆర్ –2026 మార్గదర్శకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఎటువంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో రూపొందించాల్సిన బాధ్యత బీఎల్ఓలపై ఉందని స్పష్టం చేశారు. 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకుడిని ఓటరుగా నమోదు చేయడంతో పాటు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పుల నమోదు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కామారెడ్డి మండల స్పెషల్ ఆఫీసర్/డీఆర్డీఓ పర్యవేక్షణ, సమన్వయంపై సూచనలు చేయగా, తహసీల్దార్ రేణుక చౌహాన్ ఫారాల సేకరణ, ఆన్‌లైన్ నమోదు విధానాలపై అవగాహన కల్పించారు. ఎంపీడీఓ రాజేశ్వర్ స్థానిక స్థాయిలో బీఎల్ఓలకు అందించాల్సిన సహకారంపై వివరించారు. మాస్టర్ ట్రైనర్లు సాంకేతిక అంశాలపై బీఎల్ఓలకు శిక్షణ ఇచ్చారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల బీఎల్ఓలు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.





# రాఘవపూర్‌లో బీజేపీ గ్రామ కమిటీ ఎన్నికలు

**కామారెడ్డి రూరల్ మార్చి 31 ప్రజ జ్యోతి**

కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) గ్రామ కమిటీ ఎన్నికలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీకి కొత్త బాధ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా మంద రవీందర్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షుడిగా ఆత్మకూరి రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా భూక్య కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించారు. యువ మోర్చా అధ్యక్షుడిగా మంద శేకర్, ఉపాధ్యక్షుడిగా ముత్తాగారి హరికిషన్ గౌడ్ నియమితులయ్యారు.

కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా భూక్య రవి, ఉపాధ్యక్షుడిగా నూనవత్ లక్ష్మణ్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా అనిల్, ఉపాధ్యక్షుడిగా భూక్య ప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. సలహాదారులుగా ముత్తగారి ధర్మ కిషన్ గౌడ్, మంద రాము, మంద రాజ్ కుమార్, నునావత్ రాము నియమితులయ్యారు.

ఈ కార్యక్రమానికి కామారెడ్డి మండల బీజేపీ అధ్యక్షుడు చందన శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయి కమిటీలు కీలకమని తెలిపారు. ప్రధాన కార్యదర్శి రవీందర్, మండల ఉపాధ్యక్షుడు మందస్వామి రావు మాట్లాడుతూ, గ్రామంలో పార్టీ కార్యకలాపాలను విస్తరించేందుకు కొత్త కమిటీ కృషి చేయాలని



సూచించారు. కొత్తగా ఎన్నుకోబడిన నాయకులు మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలకు సేవ చేయడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి విజయవంతంగా ముగిసింది.

# పోతంగల్ కలాన్‌లో సెన్సెస్ హెచ్ఎల్‌బి జాబితా రూపకల్పన పరిశీలన

## క్షేత్రస్థాయిలో డీఆర్‌డీఓ సురేందర్ తనిఖీ

గాంధారి, మార్చి 31 (ప్రజాజ్యోతి)

గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన సెన్సెస్ హెచ్ఎల్‌బి జాబితా రూపకల్పన ప్రక్రియను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్‌డీఓ) సురేందర్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న సర్వే తీరును, లబ్ధిదారుల వివరాల నమోదు విధానాన్ని ఆయన నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు జాబితాలో నమోదు అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గణాంకాల సేకరణలో పారదర్శకత పాటిస్తూ ఎలాంటి తప్పులు చోటుచేసుకోకుండా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాల అమలులో ఈ డేటా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు సర్వే పురోగతిపై వివరాలు అందించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలపై సిబ్బందికి డీఆర్‌డీఓ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రేణుక చౌహాన్, ఎంపీడీఓ రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ సంక్షేమ సంఘం ఫరీద్ పేట్ గ్రామ ప్రెసిడెంట్ గా ఎర్రోల వెంకట స్వామి గౌడ్ నియమకం

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 31. (ప్రజాజ్యోతి)**

తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆదేశాల మేరకు మంగళవారం కామారెడ్డి డిస్ట్రిక్ట్ బిసి ప్రెసిడెంట్ మంగలి ఎల్లయ్య మండలాల వారిగా అధ్యక్షులను నియమించారు.

కామారెడ్డి జిల్లా, పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామ ప్రెసిడెంట్ గా ఎర్రోల వెంకట స్వామి గౌడ్(సుధాత్రి ప్రాపర్టీ మేనేజ్మెంట్ –కామారెడ్డి )ని నియమించారు.

ఈ కార్యక్రమంలో కామారెడ్డి డిస్ట్రిక్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేంద్ర వర ప్రసాద్, కో–ఆర్డినటర్ పసుపునూరి నరేందర్, పాల్వంచ మండల ప్రెసిడెంట్ వడ్ల శ్రీహరి కామారెడ్డి జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు.మంగలి ఎల్లయ్య తదితరులుపాల్గొన్నారు.

# వడ్లూరులో శ్రీరామనవమి వేడుకలు

**– డిప్యూటీ తహసీల్దార్ రవీందర్, జీపీఓ భూమేష్‌కు సన్మానం**



**కామారెడ్డి రూరల్ మార్చి 31 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం వడ్లూరు గ్రామంలోని శ్రీ రామాలయం ఆలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు ఆలయానికి తరలి వచ్చి శ్రీరాముడికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం అంతా మంగళ వాయిద్యాలు, భజనలు, వేద మంత్రోచ్చారణలతో ఆధ్యాత్మిక వాతావరణంలో కళకళలాడింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కామారెడ్డి డిప్యూటీ తహసీల్దార్ రవీందర్ గారిని, వడ్లూరు గ్రామ జీపీఓ భూమేష్ గారిని ఘనంగా సన్మానించారు. ప్రజలకు అందిస్తున్న సేవలు, గ్రామాభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, అధికారులు ప్రజలకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. పండుగ సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం భక్తి శ్రద్ధలతో నిర్వహించగా, భక్తులు భారీగా హాజరై దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి వందలాది మంది భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. మహిళలు, యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు కౌన్సిలర్ , వార్డు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు. గ్రామమంతా పండుగ వాతావరణంతో కళకళలాడగా కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది.

# గుర్జాల్‌లో యువకుడి ఆత్మహత్య

గాంధారి, మార్చి 31 (ప్రజాజ్యోతి)



గాంధారి మండలంలోని గుర్జాల్ గ్రామంలో ఓ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. మంగలారం జనార్ధన్ (28), తండ్రి పెద్ద సాయిలు, వృత్తి వ్యవసాయం. ఎస్. ఐ తెలిపిన వివరాల ప్రకారం ఆయన భార్య లావణ్య, కుమార్తె స్మిత, కుమారుడు మహేందర్ ఉన్నారు. గత మూడు నెలలుగా మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న జనార్ధన్, గ్రామ పరిధిలోని తన చేనులో ఉన్న ఇనాం మైసమ్మ వద్ద మర్రిచెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్. ఐ ఆంజనేయులు తెలిపారు. సమాచారం అందుకున్న గాంధారి ఎస్ఐ ఆంజనేయులు ఆదేశాల మేరకు ఏఎస్ఐ ప్రకాష్ సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి, కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు .

# ఘనంగా గ్రామ సంఘాల భవనాల మంజూరు వేడుక

## సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మదన్ మోహన్ చిత్రపటాలకు పాలాభిషేకం



**గాంధారి, మార్చి 31 (ఆంధ్రజ్యోతి)**
గాంధారి మండల కేంద్రంలో మంగళవారం మహిళల సందడి నెలకొంది. మండలంలోని ఎనిమిది మహిళా గ్రామ సంఘాలకు ప్రభుత్వం నూతన భవనాలను మంజూరు చేయడంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ రేణుక-సంజీవ్ యాదవ్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పుష్పరాణి, ఏపీఎం ప్రసన్నకుమార్ ఈ కార్యక్రమాన్ని సంయుక్తంగా ప్రారంభించారు. మహిళా గ్రామ సంఘాల కార్యకలాపాలకు, సమావేశాలకు ప్రత్యేక భవనాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ప్రభుత్వం స్పందించి భవనాలు మంజూరు చేయడం పట్ల మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మదన్ మోహన్ చిత్రపటాలకు మహిళలు ఘనంగా పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం మహిళల సామాజిక, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గాంధారి, సింధు, తులసి, సూర్య, మణికంఠ, వరలక్ష్మి, భోగేశ్వర, శ్రావ్య గ్రామ సంఘాల అధ్యక్షురాళ్ల ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది. వేడుకలో ఏపీఎం ప్రసన్నకుమార్, సీసీలు గొర్రె రాములు, శేఖర్, రాజయ్య, సిఏలు లక్ష్మీదేవి, స్వప్న, లక్ష్మీ, ప్రియ, ప్రియాంక, సవిత, లావణ్య, వనిత పాల్గొన్నారు. అలాగే ఏఎంసీ చైర్మన్ బండారి పరమేశ్వర్, వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగసాని శ్రీనివాస్, టౌన్ అధ్యక్షుడు సంఘని బాబా, మాజీ ఎంపిటిసి కాంగ్రెస్ సీనియర్ నాయకులు తూర్పు రాజులు తదితరులు హాజరై ప్రభుత్వ నిర్ణయాన్ని కొనియాడారు. మండలంలోని వివిధ గ్రామ సంఘాల నుండి మహిళలు భారీ సంఖ్యలో తరలిరావడంతో గాంధారి కేంద్రం సందడిగా మారింది.

# గుర్జాల్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

## రూ.15 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం



**గాంధారి, మార్చి 31 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలంలోని గుర్జాల్ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయి. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు రూ.15 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ పనుల ప్రారంభంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కొత్త సీసీ రోడ్డు నిర్మాణం వల్ల గ్రామంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు, ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు గణనీయంగా తగ్గనున్నాయని అధికారులు తెలిపారు. అభివృద్ధి పనులను చేపట్టి, వేగంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇస్రోజివాడి, క్యాసంపల్లి రైతు వేదికల్లో 'రైతు నేస్తం'

## వీడియో కాన్ఫరెన్స్ -- రైతులకు విస్తృత



**కామారెడ్డి రూరల్ మార్చి 31 ప్రజా జ్యోతి**

కామారెడ్డి జిల్లా కామారెడ్డి మండలంలోని ఇస్రోజివాడి మరియు క్యాసంపల్లి గ్రామాల రైతు వేదికల్లో "రైతు నేస్తం" వీడియో కాన్ఫరెన్స్ (ఎపిసోడ్-88) కార్యక్రమం మంగళవారం (31-03-2026) ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 11:30 గంటల వరకు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, అభ్యుదయ రైతులు, యువ రైతులు, మహిళా రైతులు పెద్ద సంఖ్యలో హాజరై ఆసక్తిగా పాల్గొన్నారు. ఇస్రోజివాడి రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమానికి వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) దేవేంద్ర హాజరై రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. అదే విధంగా క్యాసంపల్లి రైతు వేదికలో కూడా ఇదే కార్యక్రమం సమాంతరంగా నిర్వహించగా, ఏఈఓ తేజస్విని పాల్గొని రైతులకు సాంకేతిక సూచనలు అందించారు. రెండు గ్రామాల్లోనూ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. కార్యక్రమంలో ముఖ్యంగా యూరియా మొబైల్ యాప్ ద్వారా ఎరువు బస్తాలను బుక్ చేసే విధానం, యూరియాను తగిన మోతాదులో వినియోగించాల్సిన అవసరం, ప్రకృతి వ్యవసాయం (ఎం ఏం ఎస్ ఎఫ్) ప్రాముఖ్యతపై రైతులకు వివరంగా తెలియజేశారు. అధిక ఎరువుల వినియోగం వల్ల నేల నాణ్యత దెబ్బతింటుందని, సమతుల్యంగా ఎరువులు వాడడం ద్వారా దిగుబడులు మెరుగుపడతాయని నిపుణులు వివరించారు. అదేవిధంగా యాదాద్రి భువనగిరి జిల్లా రాజంపేట మండలం నామిలే గ్రామానికి చెందిన అభ్యుదయ రైతు సందీప్ గారి విజయగాథను ప్రత్యక్ష ప్రసారం ద్వారా చూపించి రైతులకు ప్రేరణనిచ్చారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందవచ్చని ఆయన అనుభవాలు రైతులకు మార్గదర్శకంగా నిలిచాయి. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మామిడి పంటలో అనుసరించాల్సిన యాజమాన్య పద్ధతులు, పుష్ప దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధులు నివారించే చర్యలపై నిపుణులు వివరించారు. అలాగే యాసంగి వరిలో వచ్చే చీడపీడల నివారణకు సస్యరక్షణ చర్యలు, మందుల వినియోగం, సమయానుసారంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సవివరంగా చర్చించారు.
కార్యక్రమం ముగింపు సందర్భంగా శాస్త్రవేత్తలతో రైతుల ముఖాముఖీ నిర్వహించి, రైతులు అడిగిన ప్రశ్నలకు సమగ్ర సమాధానాలు ఇచ్చారు. పంటల నిర్వహణ, వాతావరణ మార్పులు, ఖర్చులు తగ్గించే పద్ధతులు వంటి పలు అంశాలపై రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.
ఈ కార్యక్రమం ద్వారా రైతులు ఆధునిక మరియు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై విస్తృత అవగాహన పొందడమే కాకుండా, తమ పంటల దిగుబడిని పెంచుకునేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం పొందారు. రెండు గ్రామాల రైతు వేదికల్లో కార్యక్రమం విజయవంతంగా సాగి, రైతుల నుంచి మంచి స్పందన లభించింది.
ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, యువజన సంఘాలు, రైతు సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. రైతుల అభ్యున్నతికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పలువురు అభిప్రాయపడ్డారు.

# తహశీల్దార్ ఎదుట గ్రామస్తుల బైండోవర్

**నాగిరెడ్డిపేట్,మార్చి31( ప్రజాజ్యోతి):**
నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ స్థల విషయంలో బేజ్జం చెరువు తండా,ఎర్రకుంట గ్రామస్తుల మధ్య బుధవారం ఘర్షణ జరగడంతో గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఎర్రకుంట తండా గ్రామంలోని పలువురిపై కేసు నమోదు చేసిన విషయం విధితమే. ఎర్రకుంట తండా గ్రామానికి చెందిన 15 మందివ్యక్తులపై కేసు నమోదు కావడంతో మంగళవారం నాగిరెడ్డిపేట్ తహశీల్దార్ కార్యాలయంలో ఇంచార్జీ తహశీల్దార్ రాజేశ్వర్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. బేజ్జం చెరువు తండా గ్రామంలో బందోబస్తు కొనసాగుతుందని ఎలాంటి అల్లర్లను సృష్టించిన,నిబంధనలకు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నవోదయ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం

**నాగిరెడ్డిపేట్,మార్చి31( ప్రజాజ్యోతి):**
జవహర్ నవోదయ పాఠశాలకు నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో మెట్లకుంట తండా గ్రామానికి చెందిన కొర్ర నిహాల్ సీటు సాధించడంతో మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై భార్గవ్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపి విద్యార్థిని,అతని తండ్రి వసెందర్ ను సన్మానించి అభినందలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి పాఠశాల, తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# గ్రామా పంచాయితీ నిర్మాణ స్థలాన్నిపరిశీలించిన డీపీవో....

**నాగిరెడ్డిపేట్,మార్చి31(ప్రజాజ్యోతి);**
నాగిరెడ్డిపేట్ మండలంలోని బేజ్జంచెరువు తండా గ్రామపంచాతీ నిర్మాణ స్థలాన్ని మంగళవారం జిల్లా పంచాయితీ అధికారి మురళి సందర్శించి పరిశీలించారు. గ్రామపంచాయితీ నూతన భవన నిర్మాణ విషయంలో ఎర్రకుంట తండా,బేజ్జం చెరువు తండాల గ్రామ ప్రజల మధ్య ఘర్షణ నెలకొనడంతో గ్రామా సర్పంచ్,పాలకవర్గ సభ్యులతో పాటు రెండు తండాల గ్రామప్రజలు సోమవారం ప్రజావాణిలో పిర్యాదు చేయడంతో,ప్రజావాణి పిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మంగళవారం రెండు తండాలను జిల్లా పంచాయితీ అధికారి సందర్శించి రెండు తండాల్లో గల వివిధ స్థలాన్ని పరిశీలించారు. ఈ నివేదికను జిల్లా కలెక్టర్ సమర్పిస్తామని తెలిపారు. డీపీవో వెంట గ్రామా సర్పంచ్ భాస్కర్,ఎంపీవో ప్రభాకర్ చారీ,పంచాయితీ కార్యదర్శులు అనితా,శంకర్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన గురుకులాల్లో నిబంధనల ఉల్లంఘనపై ఆగ్రహం

### బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి-బాదవత్ పరశురామ్

**గాంధారి, మార్చి 31 (ప్రజాజ్యోతి)**

గిరిజన సంక్షేమ గురుకులాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి నాయకుడు బాదవత్ పరశురామ్ డిమాండ్ చేశారు. గాంధారిలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన గురుకుల పాఠశాలల్లో జరుగుతున్న అక్రమాలను తీవ్రంగా విమర్శించారు.ప్రభుత్వం విద్యార్థుల కోసం కేటాయించిన కాస్మెటిక్ ఛార్జీలను సకాలంలో అందజేయకుండా ప్రిన్సిపాల్స్ జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల కనీస అవసరాలు కూడా తీర్చడంలో విఫలమవుతున్న అధికారులపై వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.పాఠశాలల్లో వివిధ వేడుకల పేరుతో విద్యార్థుల నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారని పరశురామ్ మండిపడ్డారు. వసూలు చేసిన నిధులతో ఉపాధ్యాయులు ఖరీదైన బహుమతులు పొందుతున్నారని ఆరోపిస్తూ, పేద కుటుంబాల నుంచి వచ్చే విద్యార్థులపై ఈ విధమైన భారం మోపడం అమానుషమని అన్నారు.అదేవిధంగా, గురుకులాల్లో ప్రభుత్వం నిర్ణయించిన ఆహార మెనూ సక్రమంగా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పౌష్టికాహారం అందించాల్సిన చోట పార్టీలకు ప్రాధాన్యత ఇస్తూ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు.విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న ఈ చర్యలను ఉపేక్షించరాదని, ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పరశురామ్ డిమాండ్ చేశారు.



# శబ్దిపూర్ గ్రామంలో ఉపాధ్యాయుడు లక్ష్మారెడ్డి రిటైర్మెంట్ వేడుకలు

**కామారెడ్డి రూరల్ మార్చి 31 ప్రజా జ్యోతి**

కామారెడ్డి జిల్లా శబ్దిపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో దీర్ఘకాలంగా సేవలందించిన సీనియర్ ఉపాధ్యాయుడు లక్ష్మారెడ్డి గారి రిటైర్మెంట్ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఘన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నో సంవత్సరాలుగా విద్యా రంగంలో విశేష సేవలు అందించిన లక్ష్మారెడ్డి గారి సేవలను గుర్తుచేసుకుంటూ గ్రామ ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు భావోద్వేగంతో పాల్గొన్నారు.



ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రేకులపల్లి పద్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, "లక్ష్మారెడ్డి గారు విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. ఆయన బోధన ద్వారా ఎన్నో మంది విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదిగారు. గ్రామానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయాలు" అని కొనియాడారు. ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కూడా మాట్లాడుతూ ఆయన నిబద్ధత, క్రమశిక్షణ, విద్యార్థుల పట్ల చూపిన శ్రద్ధను ప్రశంసించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది మాట్లాడుతూ, లక్ష్మారెడ్డి గారు సహచర ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారని, పాఠశాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి అమూల్యమని పేర్కొన్నారు. ఆయనతో కలిసి పనిచేసిన ఉపాధ్యాయులు పాత జ్ఞాపకాలను పంచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.

ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, తమ గురువుగారిపై ఉన్న అభిమానాన్ని వ్యక్తపరిచారు. కొంతమంది పూర్వ విద్యార్థులు కూడా హాజరై, తమ జీవితాల్లో లక్ష్మారెడ్డి గారి ప్రభావాన్ని గుర్తుచేసుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో భాగంగా పాఠశాల పాలకవర్గం, గ్రామ పెద్దలు కలిసి లక్ష్మారెడ్డి గారిని శాలువా, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. గుర్తుగా స్మారక చిహ్నం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, తనకు సహకరించిన పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజలు, విద్యార్థులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. "విద్యార్థుల అభివృద్ధి కోసం పనిచేయడం నా అదృష్టం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం స్నేహపూర్వక, ఆనందోత్సాహ వాతావరణంలో ముగిసింది.

# తెలంగాణ విశ్వవిద్యాలయంలో క్యాంపస్ శుభ్రత కార్యక్రమం



**నిజామాబాద్ రూరల్: మార్చి, 31 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్--XXX ఆధ్వర్యంలో "100 రోజుల కార్యాచరణ ప్రణాళిక"లో భాగంగా క్యాంపస్ క్లీన్‌నెస్ డ్రైవ్‌ను మంగళవారం విజయవంతంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి యూనిట్--XXX ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఎన్. స్వామి నాయకత్వం వహించారు. విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేశారు. క్యాంపస్‌లోని వివిధ ప్రాంతాల్లో చెత్తను తొలగించడం, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడం, పరిశుభ్రతపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు.

ఈ సందర్భంగా డా. ఎన్. స్వామి మాట్లాడుతూ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్వచ్ఛమైన పరిసరాలు ఆరోగ్యకరమైన జీవనానికి పునాది అని పేర్కొన్నారు. "100 రోజుల కార్యాచరణ ప్రణాళిక"లో భాగంగా ఇలాంటి శుభ్రత కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. విద్యార్థులు పరిశుభ్రత పట్ల బాధ్యతతో వ్యవహరించి సమాజంలో మార్పుకు దారితీయాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ముగింపులో అందరూ పరిశుభ్రతకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.

30,030



## గర్గుల్ గ్రామ బాలికలకు జాతీయ స్థాయిలో ప్రతిభ

**కామారెడ్డి రూరల్‌మార్చి 31 ప్రజా జ్యోతి**



గర్గుల్ గ్రామానికి చెందిన రానాబోయిన ప్రవళిక, కమ్మరి భవాని, కలిగోట వీణ అనే ముగ్గురు బాలికలు హాకీ ఇండియా నిర్వహించే సబ్ జూనియర్ హాకీ నేషనల్స్‌కు ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఈ ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి పోటీలు ఏప్రిల్ 1, 2026 నుండి ఏప్రిల్ 12, 2026 వరకు ఝార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీ నగరంలో జరగనున్నాయి.గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన ఈ ముగ్గురు బాలికలు తమ కష్టపాటు, పట్టుదలతో రాష్ట్ర స్థాయిలో మెప్పించి జాతీయ స్థాయికి చేరుకోవడం విశేషం. వీరి విజయంతో గర్గుల్ గ్రామం పేరు రాష్ట్రస్థాయిలో ప్రతిష్ఠత పొందిందిది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ, బాలికలు నేషనల్ స్థాయిలో రాణించి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడల్లో గ్రామీణ బాలికలు కూడా రాణించగలరని ఈ విజయం మరోసారి నిరూపించింది.స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ఈ బాలికలు ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తారని, వారికి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.రాంచీలో జరిగే పోటీల్లో ఈ ముగ్గురు బాలికలు మెరుగైన ప్రదర్శన కనబరిచి గ్రామానికి మరింత గౌరవం తీసుకురావాలని గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవి తేజ గౌడ్ కోరారు ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్



**కమ్మర్ పల్లి మార్చ్ 31,ప్రజా జ్యోతి.**

కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కార్యాలయం ముందు చలివేంద్రం ప్రారంభించారు,ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్ రిబ్బన్ కట్ చేసి చలివేంద్రం ప్రారంభించారు,ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శైలేందర్ మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామ ప్రజల తాగునీటి తపన్ని తప్పించేందుకు గ్రామ సంక్షేమం సౌకర్యం కోసం ఈ చాలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తక్కురి శేఖర్,కార్యదర్శి రాఘవేందర్,వార్డ్ సభ్యులు అనిల్,అజయ్,రాకేష్,సంతోష్ ,సురేష్,అంజిత్,.సీనియర్ నాయకులు సాదుల్లా, కరొబార్ భజేసబ్,లైన్ మెన్ శ్రీకాంత్,ఫీల్డ్ అసిస్టెంట్ అశ్వపతి తదితరులు పాల్గొన్నారు..

## గురుకుల ప్రవేశ పరీక్షలలో సీతాయిపేట్ విద్యార్థుల విజయకేతనం

**దర్పల్లి :మార్చ్/ 31 (ప్రజా జ్యోతి)**

దర్పల్లి మండలం సితాయిపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నుండి గురుకుల ప్రవేశ పరీక్షకు 14 మంది విద్యార్థులు పాల్గొనగా పదిమంది విద్యార్థులు ప్రవేశలకు సీట్లు సాధించారు ఈ సందర్భంగా సర్పంచ్ భూమేష్ మాట్లాడుతూఈ విజయం మా పాఠశాల ఉపాధ్యాయుల దని వారు ప్రణాళిక బద్ధంగా కష్టపడి పిల్లలకు మంచి చదువు ఇస్తున్నారు పిల్లల తల్లిదండ్రులుకూడా వారికి సహకరించారు ఇప్పుడు ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలే మిన్న అని నిరూపిస్తున్నారు ఇంకా నలుగురు విద్యార్థులు కూడా రెండవ దశలో సాధిస్తారని మాకు నమ్మకం ఉంది అని అన్నారు



# నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ముగ్గురు కానిస్టేబుళ్లకు పదోన్నతులు





నిజామాబాద్ రూరల్: మార్చి, 31 (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ రేట్ పరిధిలో ముగ్గురు కానిస్టేబుళ్లు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందారు.పదోన్నతి పొందిన సిబ్బంది మంగళవారం పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ను కలిసి మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు అందుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ వారిని అభినందిస్తూ, విధుల్లో మరింత నిబద్ధతతో పనిచేసి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు.ఇటీవలి కాలంగా ప్రమోషన్ కోసం ఎదురుచూస్తున్న సిబ్బందికి పదోన్నతులు రావడంతో పోలీస్ శాఖలో ఆనంద వాతావరణం నెలకొంది.

పదోన్నతి పొందిన వారి వివరాలు:

బన్సీలాల్ ( పిసి -631), మహిళ పోలీస్ స్టేషన్, నిజామాబాద్

నాగరాజు ( పిసి -889), ఆర్మూర్ పోలీస్ స్టేషన్

శ్రావణ్ కుమార్ ( పిసి -883), నందిపేట్ పోలీస్ స్టేషన్

పదోన్నతి పొందిన సిబ్బంది తమకు లభించిన అవకాశాన్ని సమర్థంగా వినియోగించుకొని బాధ్యతలను నిర్వర్తిస్తామని తెలిపారు.

# తండ్రీ కొడుకులు డి సాయ గౌడ్, డి.శీధర్ గౌడ్ పై ఎలాంటి చర్యలు తీసుకున్నారు



బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి

కోటగిరి గీత పారిశ్రమ సహకార సంఘం లో అవినీతికి పాల్పడుతున్న డి సాయ గౌడ్, డి శ్రీధర్ గౌడ్ పై అధికారులు ఏ విధంగా చర్యలు తీసుకున్నారనేది సస్పెన్స్ గా మారింది, గత కొద్ది రోజుల క్రితం కోటగిరి మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించి ఇద్దరు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది దాని యొక్క ఫలితం ఏమిటి అనేది చర్చనీయాంశంగా మారింది. గత కొద్ది రోజుల క్రితం ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో ఇలా మాట్లాడడం జరిగింది టిసిఎస్ అధ్యక్షులు డి శంకర్ గౌడ్ మాట్లాడుతూ కోటగిరి సహకార సంఘం గ్రూపు సొసైటీ రిజిస్ట్రేషన్ నెంబర్ 242 గల గ్రూప్ సొసైటీలో 60 కల్లుగీత కార్మికు లా కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నారు గత రెండు సంవత్సరాల నుండి కోటగిరి డిపో మేనేజ్మెంట్ గా డి సాయ గౌడ్ క్యాషియర్ గా డి శ్రీధర్ గౌడ్ కొనసాగుతున్నారు కోటగిరి డిపో జమ ఖర్చులు లెక్కలు ఇలాంటి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు గత రెండు సంవత్సరాల నుండి లక్షల రూపాయలు దోచుకొని దాచుకుంటున్నారు షేర్ పార్టనర్లకు లెక్కలు చెప్పకుండా అడిగిన వారిపై దౌర్జన్యం చేస్తూ ఇటు గీత కార్మికుల అటు సొసైటీ సభ్యులకు విభజించి పాలిస్తున్నారు చీమలన్నీ పుట్ట పెట్టుకుంటే అందులో విష నాగులు పండుకున్నట్టుగా తండ్రి కొడుకులు కల్లు సొసైటీ నీ చేతిలో తీసుకొని ఇష్టరాజంగా పాలిస్తున్నారు అవినీతికి పాల్పడుతూ రాజ్యమేలుతున్నారు నష్టాలు లాభాలు చూపించకుండా సొసైటీ సభ్యులకు డబ్బులు పంచకుండా రోజువారీగా వచ్చిన డబ్బులతో విలాసమైన జీవితాలు గడుపుతున్నారు అవినీతికి పాల్పడుతున్న తండ్రి కొడుకుల పై చట్ట రిత్యా చర్య తీసుకోవాలని ఈ విషయంపై నిజాంబాద్ జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ గారికి లిఖితపూర్వంగా ఫిర్యాదు చేస్తామని అన్నారు ఈరోజు నుంచి కోటగిరి గీత పరిశ్రమ సహకార సంఘం గ్రూపు సొసైటీ నీ పాలకవర్గం ద్వారా కొనసాగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు.ఏ. విఠల్ గౌడ్,టి సి ఎస్ ఉపాధ్యక్షులు.ఆర్.అరుణ్ కుమార్ గౌడ్,కార్యదర్శి. ఎస్.సాయి బాబా గౌడ్,గౌడ సంఘం నాయకులు. ఆర్.శ్యామ్ సుందర్ గౌడ్,ఆర్.రమేష్ గౌడ్,ఏం.నాగ గౌడ్,ఎస్.శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు.

# 4 లేబర్ కోడులను వెనక్కి తీసుకోవాలి

## సిపిఎం ప్రజాసంఘాల ధర్నా

బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి

రేపటి నుంచి దేశవ్యాప్తంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడులను అమలు జరపటానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించటాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బోధన్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్లే కార్డులను ప్రదర్శిస్తూ నిరసన ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ, పెట్టుబడిదారులకు కార్పొరేట్ కంపెనీలకు కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి వాటిని రేపటినుండి అమలు జరపాలని నిర్ణయించారని దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకొని కార్మిక చట్టాలను అమలు జరపాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ కేరళ రాష్ట్రంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోర్టులను తమ రాష్ట్రంలో అమలు జరపమని నిర్ణయించి అసెంబ్లీలో తీర్మానం చేయటం జరిగిందని. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అసెంబ్లీలో పేపర్ కోడ్లను వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని వాటిని అమలు జరపకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ కాలంలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున




పోరాటంలోకి రావాల్సి వస్తుందని వారు అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులతో పాటు రైతాంగాన్ని ప్రజలను నష్టపరిచే విద్యుత్తు సవరణ బిల్లును తీసుకురావడం కూడా సరైనది కాదని దాన్ని వెనక్కి తీసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, వికలాంగుల హక్కుల జాతీయ సంఘం జిల్లా కార్యదర్శి ఎన్ పి ఆర్ డి యేషాల గంగాధర్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏం గంగాధరప్ప ,.వెంకటేష్, సిఐటియు జిల్లా కోశాధికారి నన్నే సాబ్, మరియు నాయకులు పోశెట్టి, గోపి, కుమారస్వామి మమ్మద్ ఖాన్ శ్రీకాంత్. బాలకృష్ణ. నర్సింలు. మల్లేష్. పత్రి ఎల్లయ్య. బిల్లా నరసింహులు. కాశీనాథ్.తదితరులతో పాటు వివిధ సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీన్ ఎడిటింగ్‌తో వ్యవసాయంలో విప్లవం

## తెలంగాణ యూనివర్సిటీలో ప్రజాదరణ ఉపన్యాసం

నిజామాబాద్ రూరల్: మార్చి, 31 (ప్రజా జ్యోతి)

తెలంగాణ యూనివర్సిటీ వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "జీన్ ఎడిటింగ్ మరియు మొక్కల వ్యవసాయ లక్షణాల మెరుగుదల" అనే అంశంపై మంగళవారం ప్రజాదరణ ఉపన్యాసం ఘనంగా నిర్వహించారు. ఈ ఉపన్యాసాన్ని

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్, ప్లాంట్ సైన్సెస్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ రాహుల్ కుమార్ అందించారు.

ఉపన్యాసంలో డా. రాహుల్ కుమార్ ఆధునిక వ్యవసాయంలో జీన్ ఎడిటింగ్ సాంకేతికతల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా మెగాన్యూక్లియేసెస్, జింక్ ఫింగర్ న్యూక్లియేసెస్ వంటి పద్ధతులు పంటలలో ఖచ్చితమైన జన్యు మార్పులను సాధ్యం చేస్తున్నాయని తెలిపారు. ఈ సాంకేతికతల ద్వారా పంటల ఉత్పాదకత పెరగడం, పోషక విలువలు మెరుగుపడడం, వ్యాధులు మరియు వాతావరణ మార్పులకు ప్రతిరోధకత పెరగడం సాధ్యమవుతుందని చెప్పారు.

ఈ సందర్భంగా జి ఏ బి ఏ సమృద్ధిగా ఉన్న టమోటా వంటి కొత్త ఆవిష్కరణలను ప్రస్తావిస్తూ, జీన్ ఎడిటింగ్ ద్వారా ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తి సాధ్యమవుతుందని వివరించారు. అలాగే భారతదేశంలో అభివృద్ధి చేసిన జీనోమ్ ఎడిటెడ్ బియ్యం రకాల ప్రయోజనాలను వివరించారు.

జీన్ ఎడిటింగ్ వల్ల వ్యవసాయ ఉత్పాదకత పెంపు, పోషకాహార లోపాల నివారణ (బయోఫోర్టిఫికేషన్), రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు.

నియంత్రణ మరియు నైతిక అంశాలపై మాట్లాడుతూ ఈ సాంకేతికతలను సురక్షితంగా వినియోగించడానికి స్పష్టమైన విధానాలు అవసరమని, ప్రజల్లో అవగాహన పెంపు కీలకమని పేర్కొన్నారు.

కార్యక్రమం ముగింపులో విద్యార్థులు, అధ్యాపకులతో చర్చ జరగగా భవిష్యత్తు అవకాశాలు, నైతిక అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డా. అహ్మద్ అబ్దుల్ హలీమ్ ఖాన్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్‌పర్సన్ ప్రొ. ఎం. అరుణ, ప్రొ. బి. విద్యావర్ధిని, బయోటెక్నాలజీ విభాగానికి చెందిన డా. ఎ. మహేందర్, డా. కె. కిరణ్మయి, డా. జావేరియా ఉజ్మా, డా. డి. ప్రసన్న తదితరులు పాల్గొన్నారు. ఎం.ఎస్‌సి వృక్షశాస్త్రం, బయోటెక్నాలజీ విద్యార్థులు, పరిశోధకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

